# ప్రయాణం

పి.వి.రమణ

అప్పుడప్పుడే తెలవారుతోంది. చీకటి వెలుగుల సంధ్య గమ్మత్తుగా ఉంది. ఉదయ సమీరం శరీరానికి గిలిగింతలు పెడుతోంది.

సిటీబస్సు దిగి గబగబా అడుగులు వేసుకుంటూ సింహాచలం రైల్వే స్టేషన్‌లో అడుగుపెట్టాను. అప్పటికే టిక్కెట్ కౌంటర్ దగ్గర క్యూ చాంతాడులా ఉంది. చేసేది లేక ఉస్సురంటూ లైన్‌లో నిల్చున్నాను.

ఒక్కటే కౌంటర్. రెండు లైనులు. ఒకటి మగవాళ్లది. ఇంకొకటి ఆడవాళ్లది. మధ్యలో కొందరు వచ్చి ఆడవాళ్లను రిక్వెస్ట్ చేస్తూ టిక్కెట్ కోసం డబ్బులు వారి చేతిలో పెడుతున్నారు. వెనుక వరుసలో ఉన్నవాళ్లు వాళ్లని కసురుతున్నారు. అయినా ఎవరి తొందర వాళ్లది. 'మనిషి సామాజిక జంతువు' అని ఎవరో ఎక్కడో అన్నమాట గుర్తుకొచ్చింది.

అవును. ఎన్ని ఉపన్యాసాలిచ్చినా, ఇంకెన్ని ఆదర్శాలు వల్లించినా తన వరకు వస్తే మాత్రం అవన్నీ గాలికి ఎగిరిపోతుంటాయి ఇలాంటి సందర్భాల్లో. అసలు మనిషిని ఏకాంతంగా ఉన్నప్పుడు కాదు ఇలాంటి సమయాల్లో పరిశీలిస్తే అతనిలోని ఎన్నో కోణాలు బయటపడతాయి.

అప్పటికి లైన్‌లో నిల్చొని పది నిముషాలు అయ్యింది. కానీ లైన్ కొంచెం కూడా కదలలేదు. ఒకవైపు ట్రైన్ టైమ్ అయిపోతోంది. నాలో ఆందోళన మొదలైంది.

"దయ చేసి వినండి... విశాఖపట్నం నుండి కోరాపుట్ పోవు డి.ఎం.యు మరి కొద్దిసేపట్లో 2వ నెంబర్ ప్లాట్‌ఫారమ్ పైకి వచ్చును'' అన్న ప్రకటన మైక్‌లో నుండి మూడు భాషల్లోనూ ప్రసారమైంది.

జనాల్లో తోపులాట మొదలైంది.

ఏమిటో ఈ వ్యవస్థ ఒక్కటీ సజావుగా ఉండదు. ఈ సమయంలో ఇక్కడ రద్దీ ఎక్కువ అన్న సంగతి రోజూ గమనిస్తూనే ఉంటారు. అయినా ఇంకో కౌంటర్ తెరిచి టిక్కెట్ల అమ్మకం వేగవంతం చేయటానికి ప్రయత్నించరు. నాలో ఆలోచనలు కొనసాగుతుండగానే దడదడమని శబ్దం చేస్తూ ట్రైను ప్లాట్ ఫారం మీదకు వచ్చేసింది.

అంతే-

టిక్కెట్ కౌంటర్ వదిలి ఒక్కుదుటున పరుగెత్తి పట్టాలవైపు నుండే కనిపించిన కంపార్ట్‌మెంట్‌లోనికి ఎక్కేశాను.

ఆశ్చర్యం!!!

ఎప్పుడూ నానా అవస్థలు పడి టిక్కెట్ తీసుకొని ట్రైన్ ఎక్కితే నిలుచోడానిక్కూడా సీటు దొరికేది కాదుగానీ ఇప్పుడు ఆ బోగీలో జనాలు పలుచగా ఉండి సింగిల్ సీటు కిటికీ పక్కన దొరికింది. సీటులో సర్దుకొని కూర్చున్నానో లేదో ట్రైన్ కూత వేసి బయలుదేరిపోయింది.

అప్పుడు మొదలైంది నాలో ఆందోళన.

పుట్టిబుద్దెరిగి 45 వసంతాలు చూసినా నేటివరకు ఇలా టిక్కెట్ లేకుండా ప్రయత్నం చేయటం ఇదే మొదటిసారి.

అసలు ఎండల్లో ప్రయాణం చేయటమంటేనే నాకు పరమ చిరాకు. కానీ ఏం చేస్తాం? అవతల ముఖ్యమైన స్నేహితుని కూతురు వివాహం రాయగడలో. అదీ ఉదయం 10.30కు ముహూర్తం. ఈ ట్రైన్‌కి వెళితేనే ముహూర్తానికి అందుకోగలం. పోనీ ముందు రోజే వెళ్దామంటే ఇదేమన్నా పాత రోజులా? అప్పుడంటే పెళ్లి ఉన్న ఊళ్లో సొంత ఇంట్లో చేసేరు. బంధువులందరూ దాదాపు ఒకే వీధిలో ఉంటారు కాబట్టి ఒకటి రెండురోజులు ముందు వెళ్లినా వసతి దొరికేది. ఏ బంధువు ఇంట్లో గడిపినా సరిపోయేది. కానీ ఇప్పుడు అంతా రెడీ మేడ్... మేడ్ ఈజీ.. అన్నీ కళ్యాణమండపాల పెళ్లిళ్లు.

ముహూర్తానికి గంట ముందు ఎవరూ అక్కడ ఉండరు. అలాగే ముహూర్తానికి గంట తరువాత ఎవరూ అక్కడ మిగలరు. అందుకే ట్రైన్ వచ్చేసరికి ఇంకో ఆలోచన లేకుండా ఎక్కేశాను.

ట్రైన్ ఉత్తర సింహాచలంలో ఆగింది. ఒక్క క్షణం దిగిపోదామా అనిపించింది. కానీ అంతలోనే ఏదో మొండి ధైర్యం. ఏమైతే అదే అవుతుందిలే అనుకొంటూండగానే ట్రైన్ కూతవేసి పరుగందుకుంది.

ముందు రోజు కొద్దిగా వర్షం పడిందేమో? చెట్ల మీద నీటిబిందువుల్లో సూర్యకాంతి వింతగా మెరుస్తోంది.

"వేడి వేడి సమోసా...గారి....'' అంటూ ఒకడు సిల్వర్ బకెట్‌లో చుట్టూ కాగితాలు పేర్చి లోపల సమోసాలు గారెలతో కంపార్ట్‌మెంట్‌లోనికి వచ్చాడు. సమోసాల వాసన అంతా కమ్ముకొంది.

నేను కూర్చున్న సీటుకు ఎదురుగా ఉన్న పొడుగు సీటులో ఓ కుటుంబం ఉంది. ఒక సంవత్సరం చంటిపిల్ల తల్లి ఒడిలో ఆడుకుంటోంది. ఆ పిల్ల బోసినవ్వు అక్కడందరికీ ఆనందం పంచుతోంది. తండ్రి పక్కన కూర్చున్న 5 సంవత్సరాల కుర్రాడు. "డాడీ...సమోసా...'' అంటూ మారాం మొదలుపెట్టాడు.

జేబులో చిల్లర తీసి సమోసాలు కొనిచ్చాడు తండ్రి.

అంతే...అంతవరకు కొందామా? మానుదామా అని చూస్తున్న మరికొందరు గబగబా సమోసాలు కొన్నారు.

అవునంతే. ఇదో మాస్ సైకాలజీ. అందరికీ మనసులో ఉన్నా ముందుగా ఎవరూ బయటపడరు. తీరా ఒక్కడు మొదలుపెట్టేసరికి చాలామంది అదే పని చేస్తారు.

సమోసాల వాసన నా ముక్కుపుటాల నుండి ప్రయాణించి నోటిలో లాలాజలం ప్రవహింపజేసింది. అందరితో పాటు నేను కూడా నాలుగు సమోసాలు తీసుకుందామనుకున్నాను. కానీ డాక్టర్ మాటలు గుర్తొచ్చాయి.

"బయట ఎక్కడా ఏమీ తినొద్దు. ఆ ఆయిల్స్ అవీ మీ ఒంటికి పడవు'' అని చెకప్‌కి వెళ్లినప్పుడల్లా హెచ్చరిస్తుంటారాయన.

ఏమిటో చిన్నప్పుడు "అది తినొద్దు, ఇది తినొద్దు, ఆరోగ్యం చెడిపోతుంది'' అని తల్లిదండ్రులు వారించేవారు. ఇప్పుడు ఆ బాధ్యత డాక్టర్లు స్వీకరించారు.

ట్రైన్ పెందుర్తిలో ఆగింది.

అప్రయత్నంగా నా చూపు గేటు వద్దే కేంద్రీకృతమైపోయింది.

ఇప్పుడు ఎవరైనా టిక్కెట్ కలెక్టర్ ఎక్కితే-

చక్కగా ఇన్‌సర్ట్ చేసుకొని, నిగనిగలాడుతున్న బూటులో ఉన్న తను టి.సి. వచ్చినపుడు తన వద్ద టిక్కెట్ లేదని చెబితే అతడు తనవైపు ఓ దొంగలా చూస్తే ఆ చూపు తను భరించగలడా?... తోటి ప్రయాణీకులు కూడా తన వైపు అదోలా చూస్తుంటే....ఛ.... ఆ దృశ్యం ఎంత అసహ్యంగా ఉంటుంది?కానీ నేనూహించినట్లు అప్పుడేం జరగలేదు.


ట్రైన్ కూత వేసి వేగం పుంజుకొంది. టి.సి. నేనున్న బోగీలోకి రాలేదు.


'హమ్మయ్య' మనసులోనే అనుకొని ఊపిరిపీల్చుకున్నాను. కిటికీలో నుండి బయటకు చూపు సారించాను.

రైలు పట్టాలకు కొంచెం దూరంలో ఉన్న రోడ్డు మీద వాహనాలు పరుగులు తీస్తున్నాయి.

ఒక బస్ ట్రైన్‌తో పాటూ కదులుతున్నా రెండూ నిలకడగా ఉన్నట్లనిపించింది. ఐన్‌స్టీన్ 'సాపేక్ష సిద్ధాంతం' మనసులో మెదిలింది.

రోజూ చూస్తున్న విషయాన్నే కొత్త కోణంలోంచి చూసి నూతన ఆవిష్కరణలు చేసి సాంకేతిక ప్రగతికి దారి చూపిన మహనీయుల మేధాశక్తికి మనసులోనే జోహార్లర్పించాను.





బండి కొత్తవలసలో ఆగింది.

నెమ్మదినెమ్మదిగా కంపార్ట్‌మెంట్ జనాలను నింపుకుంటోంది.

నా దృష్టి ప్లాట్‌ఫారమ్‌పైకి, కంపార్ట్‌మెంట్ ద్వారం పైకి మార్చి మార్చి పరుగులు తీస్తోంది. క్షణాలు భారంగా కదులుతున్నాయి. అక్కడ ట్రైన్ చాలాసేపు ఆగింది. నా గుండె వేగం పెరిగింది. పావుగంటకి నా నిరీక్షణ ఫలించి ట్రైన్ కూత వేసింది.

"ఛుక్...ఛుక్....." క్రమంగా ప్లాట్‌ఫారమ్ దూరమైపోయింది. మళ్లీ ఊపిరి పీల్చుకున్నాను.

"ఆ...ఛాయ్...ఛాయ్.... వేడివేడి ఛాయ్..." పెద్ద స్టీలు ఫ్లాస్క్ ఒక చేత్తోను, డిస్పోజబుల్ గ్లాసులు ఇంకొక చేత్తోను పట్టుకొని అరుచుకుంటూ వచ్చాడో యువకుడు.

కొంతమందితో పాటు నేను కూడా టీ తీసుకున్నాను. టీ వేడి పదార్థం కాబట్టి తక్షణమే నా ఆరోగ్యానికి వచ్చే హాని ఏం లేదు.

ట్రైన్ కుదుపులకి టీ బట్టల మీద ఒలగకుండా జాగ్రత్తగా సిప్ చేయటం మొదలుపెట్టాను. మొదటి సిప్‌కే నోరంతా తీపిగా అయిపోయింది.

ఇంక ఆ తరువాత మరి టీ తాగాలనిపించలేదు. బలవంతంగా మరో రెండు గుక్కలు తాగి కిటికీలో నుండి గిరాటేశాను.

బండి అలమండలో ఆగింది. చిన్న చిన్న ప్లేట్లలో మామిడిపళ్లు పేర్చుకొని రెండు చేతుల్తోనూ పట్టుకొని వచ్చారు కొంతమంది అమ్ముకోడానికి. అలా వచ్చిన ఆడా మగాలో కూడా 14 సంవత్సరాల లోపు వారే ఎక్కువ మంది ఉన్నారు.

నిజమే ఆ వయసు వాళ్ల చేత అటువంటి పనులు చేయించవద్దని చట్టాలు చెబుతున్నాయి. కానీ ఏ కార్మిక చట్టాలు వారిని వారి వారి పనుల నుండి ఆపగలవు? 'ఆకలి' ముందు చట్టమైనా తలవంచవలసిందే.

నా ఎదురుగా ఉన్న సింగిల్ సీటులో సర్దుకొని కూర్చున్న ఇద్దరు యువకులు ఒక అమ్మాయిని నఖశిఖపర్యంతం చూస్తూ మామిడిపళ్ల బేరమాడుతున్నారు.

వాళ్ల చూపులు ఆ అమ్మాయి ఒంటి మీద ఎక్కడెక్కడో పాకుతున్నాయి. అలాంటి చూపులు తనకు అలవాటే అన్నట్లు ఆ అమ్మాయి మరీ గారాలుపోతోంది.


ప్రక్క పట్టాల మీద దడ దడ శబ్దం చేస్తూ మాకు వ్యతిరేక దిశలో సాగిపోయిందో గూడ్స్ బండి.

ఆ శబ్దానికి భయపడిన ఎదుట సీటులోని చంటిపాప ఆరున్నొక్కరాగం అందుకుంది. ఆ పాపను సముదాయించడానికి తెగ అవస్థ పడుతుందా తల్లి. అంతవరకూ ఆ పాప బోసినవ్వుతో ఆడుకున్న తోటి ప్రయాణీకులు తలో సలహా చెప్పడం మొదలుపెట్టారు. నోటికి అందించిన పాలసీసాని తీసేసి ఏడుస్తూనే ఉందా పాప.



## అందాల రాశి

వయసు మీద పడుతున్నా తన అందచందాలతో అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తున్న రేఖ ఈమధ్యనే 53వ ఏట ప్రవేశించింది. అసలామెకి యాభై ఏళ్లంటే కూడా నమ్మబుద్ధి కాదంటారు సినీజనాలు సైతం. నటిగా తనదైన ఇమేజ్‌ని సొంతం చేసుకున్న రేఖ ఇంకా ఒంటరే! 'నాకు పెళ్లి, పిల్లలు లేరు కాబట్టి నేనేం సాధించాను అని చాలామంది భావిస్తారని నాకు తెలుసు. కానీ జీవితంలో మనం సాధించడానికి ఎంతో వుంటుంది. ఆశావహంగా ముందుకు సాగిపోవడమే మన వంతు' అని వేదాంతాన్ని బోధిస్తుంది రేఖ.




"అయ్యో పాపం. నిద్రొస్తుందేమో పడుకోబెట్టమ్మా" అందో ముదుసలి.

ఆ తల్లి ఎదుట సీటు పైకి రెండు కాళ్లూ సాచి పాపని అడ్డాల్లో వేసుకొని జోకొట్టింది అయినా ఏడుపు ఆపలేదా పాప.

అంతలో ఆ తండ్రి బేగ్ ఓపెన్ చేసి అందులోని ఒక చీర తీసి రెండు సీట్ల మధ్య ఊయలలా కట్టాడు. పాపని ఊయలలో వేసి నోటికి పాలసీసా అందించిందా తల్లి. కిటికీలో నుంచి వస్తున్న గాలికి పాప నెమ్మదిగా నిద్రలోకి జారిపోయింది.

వాన వెలిసినట్లయింది.

ట్రైన్ విజయనగరం చేరుకుంది.

"ఇక్కడ దిగిపోయి బస్సులో వెళ్లిపోదామా?" అనిపించిందో క్షణం. ఏమో ప్లాట్‌ఫారం మీద చెకింగ్ స్క్వాడ్ ఉండొచ్చు కదా? అప్పుడైనా అవమానం తప్పదు. పైగా ఆ సమయంలో రాయగడ వెళ్లే బస్సులేమీ ఉండవు. 'రెంటికీ చెడ్డ రేవడి'లా అవుతుందప్పుడు.

నేనున్న కంపార్ట్‌మెంట్ సరిగ్గా స్టేషన్ మాస్టరు గది ముందు ఆగి ఉంది. ఓ టి.సి. స్టేషన్ మాస్టరుతో ఏదో మాట్లాడి ట్రైన్ వైపు రావడం చూశాను. నా గుండెల్లో రాయి పడింది.

"అయిపోయింది. ఇంక ఈ రోజు ఈ అవమానం నుండి నన్ను దేవుడు కూడా రక్షించలేడు." అనే నిశ్చయానికి వచ్చేశాను.

ట్రైన్ కూత వేసి మళ్లీ గమ్యం దిశగా పరుగందుకుంది.

"నామది నిన్ను పిలిచింది గానమై... వేణుగానమై" అన్న పాటను వేణువులో పలికిస్తూ వచ్చాడో వ్యక్తి. అతన్ని నడిపిస్తున్నదో నడివయస్కురాలు... "బాబూ! గుడ్డోడికి ధర్మం చెయ్యండి బాబయ్యా..." పాట ఆపినప్పుడల్లా చేయి సాచి అడుగుతుందా ఇల్లాలు. ఒకటీ అరాగా ఆ చేతిలో పడుతున్నాయి చిల్లర నాణాలు.

కాలికి ఏదో తగిలినట్లయి తృళ్లిపడి అటు చూశాను.

ఓ పదేళ్ల అబ్బాయి... ఒంటి మీద చొక్కా కూడా లేదు. చెమట మురికి కలసి శరీరం మీద చారికలు కట్టాయి. చేతిలో ఏదో గుడ్డ పట్టుకొని కంపార్ట్‌మెంట్‌ని కూర్చొనే దేకుతూ తుడుస్తున్నాడు. మధ్యమధ్య రెండు చేతులతోనూ ప్రయాణీకుల కాళ్లకి మొక్కుతూ డబ్బులు అడుక్కొంటున్నాడు వాడు.

అప్రయత్నంగా జేబులో నుండి చిల్లర తీసి ఆ కుర్రాడి చేతిలో పెట్టాను.

"ఇలా వాళ్ల పట్ల జాలితో వాళ్లకి డబ్బులిచ్చి వాళ్లని మనమే పాడుచేస్తున్నాము. కష్టపడి సంపాదించిన సొమ్ముతో కడుపు నింపుకోవటంలోని ఆనందానికి వాళ్లని దూరం చేస్తున్నాము. వాళ్లని సోమరులుగా, బిచ్చగాళ్లుగా చేస్తున్నాం. ఏం వాడికి కన్నొంకరా? కాళ్లొంకరా? చక్కగా ఏ పనో చేసుకో వచ్చు కదా? ఊహూ వాళ్లు ఒళ్లొంచరు" ఎదుట సీటులోని తెల్లబట్టల ఆసామీ ఉద్రేకంగా మాట్లాడుతున్నాడు.

ఆయన భుజం మీద నుంచి వేళాడుతున్న సంచిని బట్టి ఆయన ఏ సామాజిక కార్యకర్తో అయ్యుంటాడని అనుకొన్నాను.

విజయనగరం ప్లాట్‌ఫారం నుండి తెచ్చుకున్న చిప్స్ పేకెట్‌ని ఖాళీ చేస్తున్నాడు ఆ 5 ఏళ్ల కుర్రాడు.

పక్కసీట్లో కూర్చున్న వ్యక్తి చేతిలోని దినపత్రికను అడిగి తీసుకుని తిరగేయడం మొదలుపెట్టాను.

అంతే. అంతవరకు మడతలలో ఒదిగిపోయి యజమాని చేతిలో బుద్ధిగా ఉన్న పేపరు నా చేతిలోంచి ముక్కలు ముక్కలుగా విడిపోయి కంపార్ట్‌మెంట్ అంతా పరుచుకొంది.

"ప్రయాణంలో పేపరు ఒకరు కొంటే అందరూ కొన్నట్లే" అన్న మినీ కవితా పంక్తులు గుర్తుకొచ్చి పెదవులపై చిరుదరహాసం విరిసింది.

"చెనక్కాయలు... చెనక్కాయలు.... ఉడకబెట్టిన చెనక్కాయలు....." ఒక

గంపలో చెనక్కాయలు పట్టుకొని వచ్చిందో ఆడమనిషి. సన్నగా ముతకచీరతో వదులుగా ఉన్న బ్లౌజు, అరిగిపోయిన చెప్పులతో ఉన్న ఆమెను చూస్తుంటే 'పేదరికం' చిరునామా వేరే వెదకనక్కరలేదు అన్నట్టుగా ఉంది.

కాగితాన్ని డొల్లలుగా చుట్టి చిన్న డొక్కుతో కాయలు కొంటే ఆ కాగితం డొల్లలో వేసి ఇస్తోంది కావల్సిన వాళ్లకు.

కొద్దిసేపు కంపార్ట్‌మెంట్‌లో చెనక్కాయలు ఒళ్లు విరుచుకున్నాయి.

రైలు గజపతినగరంలో ఆగింది.

ఇంతవరకూ నా అదృష్టం బాగానే ఉంది. నేనూ దొరలాగానే ప్రయాణం చేస్తున్నాను. అవును మరి దొరికితేనే కదా దొంగని!

అక్కడ కొంతమంది తాటిముంజుల తట్టలతో గబగబా ట్రైన్ ఎక్కారు. ఎక్కిన దగ్గర నుండి ఆ తట్టల్ని సీట్ల క్రింద సర్దుకొని, కొంతమంది తెల్లటి కారీ బేగుల్లో నాలుగేసి ముంజులు వేసి వాటిని చేతివేళ్లకు చుట్టుకొని "తాటిముంజులు... తాటి ముంజులు... వేడికి చలవ... తాటిముంజులు'' అంటూ అమ్మకం మొదలుపెట్టారు.

ఒక తట్టని నేను కూర్చున్న సీటు కింద పెట్టి నా పక్కన నిలుచున్నాడో యువకుడు.

"ఏమోయ్! నువ్వెక్కడ అమ్ముతావు వాటిని?'' కాసేపైన తరువాత అడిగాను.

"రాయగడలో అమ్ముతానండీ.'' అన్నాడా యువకుడు.

"ఇవన్నీ ఎప్పుడు కొడతారు?'' నాలో తెలుసుకోవాలనే కోరిక అలా అడిగించింది.

"రాత్రి రెండు, మూడు గంటలప్పుడు వెళ్లి కొడితే గానీ ఈ టైమ్‌కి అందుకోలేమండీ.'' వినయంగా సమాధానాలిస్తున్నాడు.

"అంత రాత్రప్పుడు... ఆ చీకటిలో పురుగూ పుట్రా... ఏం భయం ఉండదా?'' ఆశ్చర్యంగా అడిగాను.

"ఏ పనీ సెయ్యకపోతే కడుపులెలా నిండుతాయండీ! ఇది మాకు అలవాటే. అయినా చెట్లు దగ్గరకు వెళ్లేటప్పుడు సేతిలో ఎప్పుడూ కత్తీ కర్రా ఉంటాయి కదాండీ! ఆపైన అంతా ఆ బగమంతుని దయ'' పైకి చూసి నమస్కరిస్తూ అన్నాడు.

"రోజుకి ఎంత గిట్టుబాటు అవుతుందేటి?''

"నూరు నూటేబై వరకు మిగులుతుందండీ.''

"మరి ఈ సీజన్ అయిపోతే ఏం చేస్తావు?''

"ఏదో ఒక కూలీపనికెళ్లిపోతాను సార్.'' అన్నాడా యువకుడు.

ఆ యువకునిలోని ఆత్మనిబ్బరం, జీవితంపట్ల గల స్పష్టమైన అవగాహన నన్ను అబ్బురపరిచాయి. ఏ దేశానికైనా ఇలాంటి వాళ్లే అవసరం. మనసులోనే అతన్ని అభినందించాను.

అంతలో ట్రైను మళ్లీ ఆగింది. ఏ స్టేషనా? అని బయటకు చూస్తే 'డొంకిన వలస' అని బోర్డు కనిపించింది. ఆ స్టేషన్‌కు ప్లాట్‌ఫారం కూడా సరిగ్గా లేదు. అయినా జనాలు అలాగే రాకపోకలకు అలవాటు పడిపోయారు.

కొంతమందిని దింపి మరికొంతమందిని నింపుకొని ట్రైను ముందుకు కదిలింది.

"జాంకాయలు...జాంకాయలు... తాజా జాంకాయలు...'' అరుచుకుంటూ వచ్చిన యువతి నెత్తిమీద తట్టలో జాంకాయలను దించింది. మంచి వయసులో పిటపిటలాడుతోందా యువతి. బిగుదైన రవిక యవ్వనం పొంగులు దాచిపెట్టలేకపోతోంది.

కొందరు మగాళ్లు బేరం కూడా ఆడకుండా జాంకాయలను కొంటున్నారు. ఆ యువతి అతిచాకచక్యంగా కాయలను ఏరి చేతివేలి కొసలు తాకీ తాకనట్లుగా కాయలను అందిస్తోంది.

డబ్బులిచ్చేటప్పుడు ఆ మగరాయుళ్లు కావాలనే ఆమె చేతిని తాకుతూ ఇస్తున్నారు.

ట్రైన్ బొబ్బిలి చేరుకుంది.

నా దృష్టి యధాలాపంగా స్టేషన్ సూపరింటెండెంట్ గదివైపు మళ్లింది. ఆ గది ముందు పెద్ద అద్దాల షోకేసులో 'బొబ్బిలి వీణ' అలంకరించబడి ఉంది. అదికాదు నన్ను ఆకర్షించింది. అక్కడ ఇద్దరు టి.సి.లు ఏదో చర్చించుకుంటూ కనిపించారు.


అక్కడ జనాలు బాగా దిగారు. ట్రైన్ తిరిగి వేగం పుంజుకుంది. ఆ టి.సి.లు ఇద్దరూ నా కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కారు. పట్టాలపై నుండి ట్రైన్ సరాసరి నా గుండెల్లోకి పరుగు పెట్టినట్లయింది.

నా కాళ్లలో సన్నగా వణుకు మొదలైంది. సరిగ్గా అప్పుడే నా దృష్టి కంపార్ట్‌మెంట్ గోడపైన ఉన్న అక్షరాలపై పడింది.

"టిక్కెట్ లేని ప్రయాణం నేరం. అందుకు జరిమానా రూ.500 వరకు లేదా ఆరు నెలలు జైలుశిక్ష!''


## తిరస్కారం

హిట్లర్ రాజ్యంలో కేవలం యూదుడైన కారణంగా అనేక బాధలకు గురైన 'ఐన్‌స్టీన్' జర్మనీ నుండి అమెరికాకు వలసపోయాడు. రెండో



ప్రపంచ యుద్ధం తర్వాత యూదులకు ప్రత్యేక దేశం ఏర్పడింది. ఆ దేశమే 'ఇజ్రాయెల్'. దానికి అధ్యక్షుడిగా ఉండమని పిలుపు వస్తే ఐన్‌స్టీన్ దాన్ని తిరస్కరించాడు!

-శ్రేష్ఠ శ్రీరామ్



ఆ అక్షరాలు చదవగానే నా ఒంట్లోంచి ఆవిర్లు బయలుదేరేయి. చొక్కా బనియను చెమటతో తడిసిపోయాయి.

తెల్లడ్రెస్ మీద నల్లకోటు వేసుకున్న ఆ ఇద్దరు టి.సి.లు 'యమకింకరుల్లా' కనిపించసాగారు.

ఇంక కూర్చోలేక బాత్‌రూమ్ వైపు నడిచాను. బాత్‌రూమ్‌కి వెళ్లి వచ్చి చల్ల గాలికి అన్నట్లుగా గేటు వద్దే కొద్దిసేపు నిల్చొని ఆ టి.సి.ల మాటల్ని చెవులు రిక్కించి విన్నాను. ఆ మాటలను బట్టి ఇద్దరూ డ్యూటీ దిగి ఇంటికి వెళుతున్నట్లుగా అర్థమయ్యింది.

"థాంక్ గాడ్' అనుకుంటూ తిరిగి వచ్చి నా సీట్లో కూలబడ్డాను. కిటికీలో నుండి బయటకు చూడసాగాను.


అక్కడక్కడ రైతులు నాగలితో పొలం దున్నుతున్నారు. గట్టిపడిన నేల నాగటి చాలుకు చీలి మన్ను విరబోసుకుంటోంది.

ట్రైన్ పార్వతీపురంలో ఆగింది. ఇక్కడ కూడా చాలామంది దిగారు.



## కొత్త పాత్రలో నమిత

కరుణానిధి కుటుంబానికి చెందిన 'కలైగ్నర్ టీవీ' కోసం సిమ్రాన్ యాంకర్‌గా మారుతోంది అనే వార్త చదివాం కదా! కానీ ఈ కార్యక్రమానికి పారితోషికం విషయమై కుదరక సిమ్రాన్ తప్పుకుందిట. ఆమెకు మారుగా తమిళ సినీ రంగంలో క్రేజ్ తెచ్చుకుంటున్న నమితని ఎన్నుకున్నారు ఆ కార్యక్రమ నిర్వాహకులు. నమిత ఇందుకు సంతోషంగా అంగీకరించిందిట. డాన్స్‌కి సంబంధించిన ఈ ప్రోగ్రామ్‌ని హోస్ట్ చేయడం తనకెంతో ఆనందంగా వుందంటోంది నమిత.




విశాఖ నుండి బొబ్బిలి, పార్వతీపురం వరకు ఈ ట్రైన్‌లో రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఎందుకంటే సమయమూ, చార్జీ రెండూ ఆదా అవుతాయి మరి.

అక్కడ లైను వ్యాపారులు తమ సామాన్ల సంచులతో కనిపించిన బోగీనల్లా నింపేస్తూ తెగ హడావుడి చేస్తున్నారు. ఆంధ్రా-ఒరిస్సాల మధ్య ఉన్న పన్నుల తేడా ఈ వ్యాపారుల పాలిట వరం. ఏయే వస్తువులు ఎక్కడ చౌకగా అమ్ముడవుతాయో వాళ్లకి బాగా తెలుసు. అందుకు ఈ పాసింజర్ ట్రైన్స్‌ని బాగా ఉపయోగించుకుంటారు వాళ్లు.

బండి కూతవేసి ముందుకురికింది.

నా దృష్టి గేటు వైపు ప్రసరించింది. అక్కడ టి.సి.లు లేరు. ఒకసారి కంపార్ట్‌మెంట్ అంతా కలియజూశాను.

ఎదుట చంటిపాప కుటుంబం వాళ్లు లేరు. ఎక్కడో దిగిపోయారన్న మాట.

చల్లగాలి శరీరానికి తాకడంతో నెమ్మదిగా కళ్లుమూతలు పడ్డాయి.

తిరిగి మెలకువ వచ్చేసరికి ట్రైను 'జిమిడిపేట' స్టేషన్‌లో ఆగింది.

అక్కడంతా ఒరిస్సా సంస్కృతి విలక్షణంగా కనిపించింది.

చుట్టూ కొండలు బోర్లించిన పెద్ద పెద్ద ఇనుప కళాయిల్లా ఉన్నాయి.

అక్కడక్కడా పొడవాటి చెట్లు గాలికి కదులుతూ 'చిన్నపిల్లలు చేసే వచ్చీరాని నాట్య విన్యాసాల్లా' ఉన్నాయి.

సమయం పది అవుతుందేమో వైశాఖమాసం ఎండ తన ప్రతాపం చూపడం మొదలైంది.

కొండ పక్కగా వెళుతోంది రైలు. ఆ కొండ దాటితే కింద నదిని కలుపుతూ సుమారు ఏభై అడుగులు నిలువుగా ఎత్తైన వంతెన. ఆ వంతెన మీద నుంచి చూస్తే కింద నురుగులు కక్కుతూ వడివడిగా సాగిపోతున్న నది హృదయాన్ని పులకింపజేసింది.

సిగ్నల్ అందక ట్రైన్ రాయగడకే అలంకారమైన మజ్జిగౌరమ్మ గుడి దగ్గర ఆగింది.మజ్జిగౌరమ్మ.... ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు ఒరిస్సా వారికి కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రతీరోజూ ఎక్కడెక్కడ నుండో ఎంతోమంది భక్తులు వచ్చి ఆ తల్లిని దర్శించుకుంటూ ఉంటారు. ఇంక ఆదివారం, బుధవారం ఆ గుడికి వచ్చే యాత్రికులతో అటువైపు వచ్చే రైళ్లన్నీ నిండిపోతాయి.

గుడికి వచ్చే యాత్రికులు గబగబా అక్కడ దిగిపోతున్నారు.

నేను కూడా వారితో పాటు చకచకా దిగిపోయాను.

అంతలోనే గ్రీన్ సిగ్నల్ అందటంతో ట్రైను కూతవేసి రాయగడ ప్లాట్‌ఫారమ్ దిశగా పరుగులు తీసింది.

ఒక్క క్షణం వెళ్లిపోతున్న ట్రైన్ వైపు చూస్తూ నిలుచుండిపోయాను.

"తప్పు చేశానా?" మనసు ఇంకా కొట్లాడుతూనే ఉంది.

ఆ వెనువెంటనే వచ్చిన ఆలోచన మలయసమీరంలా హృదయాన్ని చల్లబరిచింది.

"అవును. అలానే చెయ్యాలి." మనసులోనే మరోసారి అనుకొని గుడి వైపు అడుగువేశాను.

గుడి ముందు ఉన్న గుర్రం విగ్రహాన్ని దాటి మెట్లు ఎక్కి మండపం దాటి గర్భగుడి వైపు నడిచాను.

మొహమంతా సింధూరం పూయబడి, ఎర్రని నాలుక చాపుతూ బంగారు కమ్మలు, కర్ణాభరణాలతో ఉన్న మూలవిగ్రహాన్ని ఎంతో భక్తి ప్రపత్తులతో నమస్కరిస్తున్నారు భక్తులు. కొందరు అక్కడే సాష్టాంగ పడుతున్నారు.

ఒక్క క్షణం కళ్లు మూసుకొని దేవిని ధ్యానించాను. బయటకు వస్తూ పక్కనే ఉన్న 'హుండీ' లోనికి టిక్కెట్ కోసం ఉంచిన డబ్బులు జారవిడిచాను.

ఇప్పుడు నా మనసు దూదిపింజలా తేలిక పడినట్లయింది.

గుడి బయటకు వచ్చి ఆటోలో కూర్చుని కళ్యాణమండపం అడ్రసు చెప్పాను.

★